క్లుప్తంగా

రూరల్ మండల వైఎస్సార్ సీపీ అభ్యర్థులు వీరే

తెనాలిటౌన్: రూరల్ మండలంలో నేడు జరిగే పంచాయతీ రాజ్ స్థానిక సంస్థల ఎన్నికలలో వైఎస్సార్ సీపీ జెడ్పీటీసీ అభ్యర్థినిగా కాలిశెట్టి ఉషారాణి బరిలో ఉన్నారు. అదేవిధంగా కటివరం-1 ఎంపీటీసీ అభ్యర్థిగా కరుణ రాజ్యలక్ష్మి, కటివరం – 2 మందపాటి వెంకటలక్ష్మి, అంగలకుదురు – 1 ఉరిటి నాగేశ్వరరావు, అంగలకుదురు – 2 కొండముది కిరణ్ చంద్ర, బుర్రిపాలెం ఇర్ల లాజరు, గుడివాడ తోడేటి సుహాసిని, హాఫ్ పేట నూనె మాధవి, జగడగుంటపాలెం కుంభం బాలాజీ, కంచర్లపాలెం కటివరపు దీపిక, కొలకలూరు – 1 సురవరపు శ్రీనివాసరెడ్డి, కొలకలూరు-2 కురం విశాలాక్షి, కొలకలూరు -3 కోడూరు రమేష్ బాబు, కొలకలూరు-4 ఉన్నం అఖిలేష్, కోపల్లె – దశావత్ సాయి దత్త నాయక్, మల్లెపాడు – పినపాటి మౌనిక, నందివెలుగ – 1 నల్లూరి వీరాంజనేయులు, నందివెలుగ-2 వట్టిప్రోలు జోజి రాణి, పెదరావూరు-1 చేబ్రోలు స్టెఫీ, పెదరావూరు-2 వేమూరి లక్ష్మీరాజ్యం, సంగం జాగర్లమూడి – యన్నం సుబ్బారావు, తేల ప్రోలు- షేక్ బీబీ జాన్ పోటీలో ఉన్నారు. వీరందరికీ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు చెన్నుబోయిన బోయిన శ్రీనివాసరావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

వీడని 'మురసు'



తెనాలిఅర్బన్: మురసు తుఫాన్ ప్రభావం ఇంకా తెనాలిని వీడలేదు. బుధవారం ఉదయం నుంచి ఎడతెరిపి వచ్చి సాయంత్రం ఒక్కసారిగా చల్లబడింది. 4.30 గంటల నుంచి చిరు జల్లులతో కూడిన వర్షం పడుతూ వచ్చింది. చలిగా ఉండటం...వర్షం వీడకపోవటంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. గురువారం ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు జరగనుండటంతో అందరిలో వర్ష భయం పట్టుకుంది. ఓట్ల శాతం తక్కువ అవుతుందేమో అనే అందోళన అభ్యర్థుల్లో నెలకొంది.

23కు మారిన కౌన్సిల్ ప్రమాణస్వీకారం

తెనాలి అర్బన్: రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశం ప్రకారం కొత్తగా ఎన్నికైన మున్సిపల్ పాలక వర్గాలు ఈనెల 9వ తేదీన ప్రమాణం చేయాల్సి వుండగా, మళ్లీ ఆ గడువును పొడిగించారు. కొత్తగా ఎన్నికైన చైర్‌పర్సన్ల విజ్ఞప్తి మేరకు ఈనెల 23వ తేదీన ప్రమాణస్వీకారం చేయాల్సిందిగా ఎన్నికల కమిషన్ బుధవారం సాయంత్రం ఉత్తర్వులిచ్చింది. ఈనెల 9న అమావాస్య ఘడియలు కావటంతో ఆరోజు ప్రమాణం చేసేందుకు చైర్‌పర్సన్లు విముఖత చూపారు. ఇదే విషయాన్ని ప్రస్తావిస్తూ మరొక రోజు సూచించాలని కోరటంతో 23వ తేదీని నిర్ణయించినట్లు తెలిసింది. ఆ ప్రకారం తెనాలి మున్సిపాలిటీకి ఎన్నికైన చైర్‌పర్సన్ తోటకూర వెంకటరమణారావు, కౌన్సిలర్ అభ్యర్థులు అదే రోజున ప్రమాణస్వీకారం చేస్తారు. వైస్ చైర్మన్ ఎన్నికను కూడా నిర్వహిస్తారు. దీనికి సంబంధించిన ఆదేశాలను ఉన్నతాధికారులు ఇచ్చారు. చైర్‌పర్సన్ ఎన్నికకు ప్రత్యేక అధికారిని నియమిస్తారని తెలిసింది.

ఎన్నికలకు పటిష్ట బందోబస్తు

డీఎస్పీ జనార్ధనరావు

తెనాలిరూరల్: ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల బందోబస్తు కోసం అన్ని విధాలా సిద్ధంగా ఉన్నామని తెనాలి డీఎస్పీ బి.జనార్ధనరావు తెలిపారు. అవసరమైన సిబ్బందిని ఇప్పటికే ఎన్నికల విధులకు కేటాయించామన్నారు. స్థానిక జేఎంజే కళాశాలలో ఎన్నికల బందోబస్తు విశధుల్లో ఉండే సిబ్బందికి ఆయన పలు సూచనలు చేశారు. అనంతదరం మాట్లాడుతూ తెనాలిలో ఎన్నికల విధుల్లో 150 పోలీసులు సిబ్బందితో పాటు 50 మంది మహిళా పోలీసులు, స్పెషల్ ఫోర్సు సిద్ధంగా ఉందని చెప్పారు. 79 పోలింగ్ కేంద్రాలలో ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండ చర్యలు తీసుకుంటున్నామని, ప్రజలందరూ స్వాచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.

స్వేచ్ఛాయుత ఓటింగ్ అందరి లక్ష్యం కావాలి

కొల్లిపర: పరిషత్ ఎన్నికల్లో అర్హత గల ఓటర్లు అందరూ స్వేచ్ఛగా ఓటు వేసేలా చూడడం అందరి లక్ష్యంగా కావాలని కొల్లిపర మండల రిటర్నింగ్ అధికారి క్రిష్టి అభినవ్ అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద నేడు జరిగే ఎంపీటీసీ ఎన్నికలకు సంబంధించి పీఓ, ఏపీఓలకు పోలింగ్ సామగ్రి, ఐడీ కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా పోలింగ్ సమయంలో వారు తీసుకోవాల్సి జాగ్రత్తలు గురించి అవగాహన కల్పించారు. సహాయ రిటర్నింగ్ అధికారి ఎంపీడీవో విజయలక్ష్మి, తహసీల్దార్ సిద్ధార్థ పాల్గొన్నారు.



సాంకేతిక విషయాలపై సిబ్బందికి అవగాహన కల్పిస్తున్న రిటర్నింగ్ అధికారి దుర్గాబాయి



ఎన్నికల నిర్వహణపై పోలీసు సిబ్బందికి సూచనలు ఇస్తున్న డీఎస్పీ జనార్దన్ రావు



సామగ్రి తెచ్చుకుంటున్న సిబ్బంది

'పరిషత్' పోలింగ్‌కు సర్వం సిద్ధం

- ఎన్నికల విధుల్లో 500 మంది పోలింగ్ సిబ్బంది
- 200 మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు
- ప్రతి పోలింగ్ కేంద్రంలో నిఘా కెమెరాలు
- 124 మందిపై బైండోవర్ కేసులు
- మండల ఎన్నికల రిటర్నింగ్ అధికారి డి.దుర్గాభాయి



ఎన్నికల సామగ్రిని సరిచూసుకుంటున్న పోలింగ్ సిబ్బంది

తెనాలిటౌన్: ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించి మండలంలో ఏర్పాట్లు పూర్తయినట్లు మండల ఎన్నికల రిటర్నింగ్ అధికారి డి. దుర్గాభాయి చెప్పారు. స్థానిక జేఎంజే మహిళా కళాశాలలో మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్‌ను పరిశీలించిన అనంతరం ఆమె మాట్లాడారు. మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ తొలుత ఎన్ఆర్ ఇంజినీరింగ్ కాలేజీ నుంచి జరపాలని తలంచినా, వర్షాల కారణంగా జేఎంజే కళాశాలకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మార్చినట్లు చెప్పారు. సెంటరు మారిన విషయాన్ని సిబ్బందికి ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చామని అందరూ స్పందించినట్లు తెలిపారు. పోలింగ్ విధులకు 470 మంది సిబ్బందిని కేటాయించామని, మరో 30 మంది అదనపు సిబ్బంది కూడా అందుబాటులో ఉన్నట్లు వివరించారు. మండలంలో 79 పోలింగ్ బూతులు ఉన్నాయని, మండలం మొత్తాన్ని ఆరు రూట్లుగా విభజించి 15 బస్సులను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఆరుగురు రూట్ ఆఫీసర్స్, ముగ్గురు జోనల్ ఆఫీసర్స్ ఉన్నట్లు వెల్లడించారు. మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ అనంతరం సిబ్బంది పోలింగ్ విధులకు హాజరయ్యే విధంగా వారు పర్యవేక్షిస్తారన్నారు.

26 హైపర్ సెన్సిటివ్ కేంద్రాలు..

మండలంలో 26 హైపర్ సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాలు గుర్తించామని, అక్కడ అదనపు పోలీసు బలగాలు ఉండేలా చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. తెనాలి మండల పరిధిలో మొత్తం 18 గ్రామాలు ఉండగా 21 ఎంపీటీసీ స్థానాలు ఉన్నట్లు తెలిపారు. ఎన్నికల బరిలో 46 మంది అభ్యర్థులు ఉన్నట్లు వివరించారు. వైయస్సార్సీపి అభ్యర్థులు 21 మంది, టిడిపి 11, జనసేన 10, స్వతంత్ర అభ్యర్థులు నలుగురు పోటీలో ఉన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద సీసీ కెమెరాల పర్యవేక్షణ ఉంటుందని వివరించారు. కొలకలూరు – 13, కటివరం – 8, జగడిగుంటపాలెం-5, హైపర్ సెన్సిటివ్ కేంద్రాలుగా నిర్ధారించినట్లు తెలిపారు. మొత్తం 26 సమస్యత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి ఆ ప్రాంతంలో ప్రత్యేక బలగాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

- గురువారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు పోలింగ్ జరుగుతుందని తెలిపారు. మండల పరిధిలో 65,965 మంది ఓటర్లు ఉండగా వీరిలో పురుషులు 31,948, మహిళలు 34,013 ఇతరులు నలుగురు ఉన్నట్లు చెప్పారు. 7వ తేదీ ఉదయం 8 గంటల నుంచి స్థానిక వీఎస్ఆర్ అండ్ ఎన్‌వీఆర్ కళాశాలలో డివిజన్ పరిధిలోని ఆరు మండలాలకు కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుందని వెల్లడించారు. కార్యక్రమంలో ఏఈ ఆర్ఓలు కేవీ గోపాలకృష్ణ, అతోట దీప్తి, డీఎస్పీ బి.జనార్దన్ రావు, సీఐ రాంబాబు, రూరల్ ఎస్ఐ కె.ఆనంద్, ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు, పోలింగ్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

132 మంది సిబ్బందితో పటిష్ట బందోబస్తు

గుంటూరు డీఎస్పీ గోలి లక్ష్మయ్య

కొల్లిపర: మండల పరిధిలో గురువారం జరగనున్న పరిషత్ పోలింగ్‌కు 132 మంది పోలీస్ సిబ్బందితో పాటు డీఎస్పీలు ఇద్దరు, సీఐలు ముగ్గురు, ఎస్ఐలు ఎనిమిది మందితో కొల్లిపర మండలంలోని 66 పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు గుంటూరు డీఎస్పీ గోలి లక్ష్మయ్య తెలిపారు. బుధవారం మండల పరిధిలోని తూములూరు మర్రెడ్డి కళ్యాణ మండపం వద్ద పరిషత్ ఎన్నికలకు హాజరైన పోలీస్ సిబ్బందికి ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు ఎన్నికల విధులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొల్లిపర మండలంలో ఎంపీటీసీ. జెడ్పీటీసీ పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.పోలీస్ సిబ్బంది ఎన్నికల నియమావళి ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల వద్ద గుంపులుగా ఉండకూడదన్నారు. ఓటరుల ప్రశాంతంగా క్యూలో వెళ్లి ఓటు హక్కును వినియోగించుకునేలా పోలీస్ సిబ్బంది ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. తెనాలి రూరల్ సీఐ రసూల్ నాయక్, ట్రీ టౌన్ సీఐ శివరామకృష్ణయ్య, కొల్లిపర ఎస్ఐ ఎన్.సి ప్రసాద్, 132 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



పరిషత్ ఎన్నికలకు హాజరైన పోలీస్ సిబ్బందికి అవగాహన కల్పిస్తున్న డీఎస్పీ లక్ష్మయ్య

యాదవ సంఘీయుల 'సదర్ సయ్యాట'

మంగళగిరిలో ఈనెల 13న నిర్వహణ

తెనాలి: తెలంగాణలో జరుగుతున్న యాదవ సంఘీయుల 'సదర్ సయ్యాట' ఆంధ్రప్రదేశ్‌లో రెండో పర్యాయం ఈనెల 13వ తేదీన మంగళగిరిలో జరగనుంది. అక్కడి శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో ఆరోజు సాయంత్రం 5 గంటలకు ఆరంభమయ్యే సదర్ సయ్యాట కార్యక్రమాన్ని భారీస్థాయిలో నిర్వహించనున్నారు. దీనికి సంబంధించిన ఆహ్వాన పత్రికను ఆహ్వాన కమిటీ నాయకులు బుధవారం స్థానిక గాంధీనగర్‌లో విలేకరుల సమావేశంలో ఆవిష్కరించారు. వివరాలను తెలియజేశారు. సదర్ సయ్యాటకు తెలంగాణ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎంపీ ఎం.అనిల్‌కుమార్ యాదవ్, బీసీవై పార్టీ అధ్యక్షుడు బోడే రామచంద్ర యాదవ్, మాజీ మంత్రి పి.అనిల్‌కుమార్ యాదవ్, చీరాల ఎమ్మెల్యే ఎం.మాలకొండయ్య యాదవ్, ఏపీ యాదవ కార్పొరేషన్ చైర్మన్ గోళ్ల నరసింహం యాదవ్, సదర్ వ్యవస్థాపకులు పి.లడ్డు యాదవ్, సదర్ ఐకాన్ స్వప్న యాదవ్ తదతరులు పాల్గొన్నారు.



ఆహ్వాన పత్రికను ఆవిష్కరించిన ఆహ్వాన కమిటీ నాయకులు

ప్రముఖులు పాల్గొంటారని తెలిపారు. ఆహ్వానపత్రిక ఆవిష్కరణలో డీపీ యాదవ్, తాడిబోయిన శ్రీనివాసరావు, తోట దుర్గాప్రసాద్, తట్టుకూళ్ల అశోక్‌యాదవ్, మైలా హరికృష్ణ, తాడిబోయిన బ్రహ్మేశ్వరరావు, ఆరాధ్యుల శివయాదవ్, కుక్కల రాజా, కుర్రా వెంకట సుబ్బారావు, సమాది మహేష్, బేరం శ్రీను, నరాల సాంబయ్య, నల్లగొర్ల రాఘవయ్య, కాజా పున్నయ్య, తోట శ్రీనివాసరావు, దరిశి శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులకు పౌష్టికాహారంపై అవగాహన

మంగళగిరి టౌన్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు మంగళగిరి ఆర్టీసీ బస్ డిపోలో ఈనెల 1 నుంచి 7వ తేదీ వరకు నిర్వహిస్తున్న 'బ్రిక్స్ సస్టైనబుల్ లైఫ్‌స్టైల్' వారోత్సవాల్లో భాగంగా బుధవారం ఉద్యోగులకు ఆరోగ్యం, పౌష్టికాహారంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మంగళగిరి బస్ స్టేషన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో వెల్‌నెస్ కోచ్ తగరం మార్క్ ముఖ్యఅతిథిగా పాల్గొని పౌష్టికాహారం తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. ఉద్యోగులు రోజువారీ విధుల్లో ఎంత బిజీగా ఉన్నప్పటికీ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. సమతుల్య ఆహారం తీసుకోవడం, ఆకుకూరలు, పండ్లు, పప్పుధాన్యాలు, తగినంత నీరు తీసుకోవడం ద్వారా శరీరానికి అవసరమైన పోషకాలు అందుతాయని అన్నారు. ఆరోగ్యకరమైన జీవనశైలి వ్యక్తిగత సంక్షేమానికే కాకుండా మెరుగైన పనితీరుకు కూడా తోడ్పడుతుందని చెప్పారు. కార్యక్రమంలో మంగళగిరి డిపో మేనేజర్ ఎస్.సునీల్‌కుమార్, ట్రాఫిక్ సూపర్‌వైజర్ డీజీ నాయక్, ఆఫీస్ సూపరింటెండెంట్ శర్మ, డిపో ఉద్యోగ సంఘ నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తగరం మార్క్

పోలింగ్‌కు వేళాయె

దుగ్గిరాల: స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల సిబ్బంది చేరుకున్నారు. బుధవారం దుగ్గిరాలలోని బాలుర జిల్లా పరిషత్ పాఠశాల నుంచి సిబ్బంది తమ ఎన్నికల సామాగ్రితో బయలుదేరి వెళ్లారు. సుమారు 450 మంది పోలింగ్ సిబ్బంది, బందోబస్తుగా 130 మంది పోలీసు అధికారులు తమ విధులు నిర్వహించనున్నారు. కాగా ఆర్వో, ఎంపీడీవో, మండల స్థాయి అధికారులు ఎన్నికల సిబ్బందిని ఆయా ఎన్నికల కేంద్రాలకు రూట్ మాప్‌ల ద్వారా తరలించారు.

ఆరోగ్యకర జీవన విధానంపై అవగాహన



తెనాలి అర్బన్: కేంద్రప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం దేశవ్యాప్తంగా జరుగుతున్న బ్రిక్స్ వారోత్సవాల్లో భాగంగా నాలుగో రోజైన బుధవారం స్థానిక ఆర్టీసీ బస్‌స్టేషను గ్యారేజీలో సమావేశం నిర్వహించారు. గ్యారేజీ, ట్రాఫిక్ స్టాఫ్‌తో ఏర్పాటైన సమావేశంలో ఆహారం, న్యూట్రిషన్, ఆరోగ్యకర జీవనవిధానంపై అవగాహన కల్పించారు. న్యూట్రిషనిస్ట్ డాక్టర్ మంజు సమావేశంలో మాట్లాడుతూ ఆరోగ్యకర జీవన విధానాన్ని అలవరచుకునేందుకు అవసరమైన సూచనలు చేశారు. ఆరోగ్య రక్షణ, పోషకాహారం, సమతుల ఆహారం, ఆహారం వృధా కాకుండా చూసుకోవటం వంటి అంశాలను వివరించారు. అనంతరం ఆరోగ్యకర జీవనవిధానం అలవరచుకుంటామని సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. సమావేశంలో డిపో మేనేజర్ ఎ.రాజశేఖర్, అసిస్టెంట్ మేనేజరు ప్రసాద్, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

యువతి విషయమై దాడి

తెనాలిరూరల్: యువతి విషయమై యువకులు దాడికి పాల్పడిన ఘటనపై కేసు నమోదైంది. పాండురంగపేటకు చెందిన ఆరుగురు యువకులను యువతి విషయమై మాట్లాడదాం అని షణ్ముఖ్ మరో 15 మంది గత నెల 30 అర్ధరాత్రి బాలాజీరావుపేట శివారుకు రమ్మని పిలిచారు. వెళ్లిన ఆరుగురిపై దాడి చేసి తీవ్రంగా గాయపర్చారు. బాధితుల ఫిర్యాదు మేరకు త్రీ టౌన్ పోలీసులు కేసు బుధవారం నమోదు చేశారు.

అర్చకుడు రఘు రామాచార్యులు మృతి



రఘు రామాచార్యులు (ఫైల్)


తెనాలిటౌన్: నారాయణం రఘు రామాచార్యులు మృతి తీరని లోటని పలువురు అర్చకులు సంతాపం తెలిపారు. రూరల్ మండలం సంగం జాగర్లమూడి గ్రామానికి చెందిన వైఖానస పండితులు, శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం వంశపారంపర్య అర్చకుడు నారాయణ రఘురామాచార్యులు (75) మంగళవారం సాయంత్రం ఆయన స్వగృహంలో కన్నుమూశారు. గత కొద్దికాలంగా ఆయన అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్నారు. ఐదు దశాబ్దాలపైగా అర్చక వృత్తిలో, ఆగమ వృత్తిలో కొనసాగిన రఘురామా చార్యులు మృతి పట్ల పలువురు సంతాపం తెలిపారు. ఆయనకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. బుధవారం ఆయన భౌతిక కాయాన్ని ఆలయ కార్య నిర్వాహణాధికారి, గ్రామ పెద్దలు, గ్రామస్తులు ,అర్చక సంఘం నాయకులు సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

పంటలను తెగుళ్ల నుంచి కాపాడుకోవాలి

దుగ్గిరాల: మురసు తుఫాన్ ప్రభావిత పంటలను తెగుళ్ల నుంచి కాపాడుకోవాలని వ్యవసాయ శాస్త్రవేత్తల బృందం రైతులకు సూచించింది. బుధవారం దుగ్గిరాల మండలం పెదకొండూరు గ్రామంలోని వరిపంటను శాస్త్రవేత్తలు పరిశీలించారు. పడిపోయిన వరి దుబ్బులను నిలబెట్టి కట్టలుగా కట్టుకోవాలని.. పొలాల్లో నిలిచిన నీటని వెంటనే బయటకు మళ్లించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. వ్యవసాయశాఖ మండల అధికారి ఆర్. విజయబాబు మాట్లాడుతూ.. పంటనష్ట నివేదికలను ప్రాథమిక అంచనా ప్రకారం ఉన్నతాధికారులకు తెలిపామన్నారు. రైతులందరూ శాస్త్రవేత్తల సూచనలు పాటించాలని కోరారు. కార్యక్రమంలో ఎన్‌జీ రంగా యూనివర్సిటీ ఆచార్య పీవీ సత్యనారాయణ, లాం ఫామ్ ఏడీఆర్ దుర్గాప్రసాద్, గుంటూరు డీడీఏ సునీత, కొల్లిపర ఏడీ ఎన్.శ్రీనివాస్‌రెడ్డి, వ్యవసాయశాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

శివకుమార్‌ను కలిసిన కౌన్సిలర్లు

తెనాలి: తెనాలిలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు బుధవారం పార్టీ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్‌ను కలిశారు. తమకు పార్టీ అభ్యర్థిత్వాన్ని ఇచ్చి, తమ గెలుపునకు కృషిచేసినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు కఠారి హరీష్, కామపల్లి లక్ష్మయ్య, కొమ్ము భిక్షాలు రాయల్, గెడ్డటి బాలభాస్కరరావు, అత్తోట అమృతరాజు ఉన్నారు.



శివకుమార్‌తో కౌన్సిలర్లు

వైఎస్సార్ సీపీ కంచుకోట 'కొల్లిపర'

- జెడ్పీటీసీ సూర్యకుమారి గెలుపు నల్లేరుపై నడకే!
- ఏడు దశాబ్దాల రాజకీయ కుటుంబం
- మెజారిటీ ఎంపీటీసీ స్థానాల్లోనూ గెలుపునకు అవకాశం



కొల్లిపర: జెడ్పీటీసీ/ఎంపీపీ ఎన్నికల ప్రచారం ముగిసింది. గత పదిరోజుల నుంచి వీధివీధినా హోరెత్తించిన ప్రచార మైకులు మూగబోయాయి. మండల కేంద్రంలోని అనేక గ్రామాల్లో రచ్చబండ చర్చలు కొనసాగుతున్నాయి. గురువారం జరగనున్న పోలింగ్‌లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జడ్పీటీసీ అభ్యర్థిని గుదిబండి సూర్యకుమారి, పార్టీ ఎంపీటీసీ అభ్యర్థులు గెలుపు ఖాయమన్న భావన వినవస్తోంది. జెడ్పీటీసీ అభ్యర్థిని సూర్యకుమారి ఉన్నత విద్యావంతురాలు. రాజకీయ కుటుంబం నుంచి వచ్చిన మహిళ. ఆ కుటుంబం ఏడు దశాబ్దాలుగా రాజకీయాల్లో కొనసాగుతోంది. కొల్లిపర మండలంలో అనేక అభివృద్ధి పనుల్లో ఆ కుటుంబ ముద్ర కనిపిస్తుంది. కొల్లిపర మండలం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి కంచుకోటని తెలిసిందే. గత రెండు పర్యాయాలుగా ఎన్నికైన జెడ్పీటీసీ, ఎంపీటీసీలు, ఎంపీపీలు వైఎస్సార్ సీపీ నుంచి గెలిచినవారేనని గుర్తుచేస్తున్నారు. ప్రస్తుత కూటమి పార్టీల ప్రభుత్వం రాష్ట్రంలో అధికారం ఉన్నా కొల్లిపర మండలంలో మాత్రం స్థానిక ఎన్నికల్లో కేవలం వైఎస్సార్ సీపీ అభ్యర్థులు మాత్రమే గెలుపొందే అవకాశాలు ఉన్నాయని అంచనా వేస్తున్నారు. మండలంలో జెడ్పీటీసీగా సూర్యకుమారి, ఎంపీటీసీలు గెలుపొంది ఎంపీపీగా పల్లె కోటేశ్వరమ్మ పదవిని చేపడతారని భావిస్తున్నారు.

– ఈ సందర్భంగా గుదిబండి సూర్యకుమారి మాట్లాడుతూ కొల్లిపర గ్రామంలో చిన్న మునసబుగా పేరు తెచ్చుకున్న తన భర్తకి తాత అయిన గుదిబండి బసివిరెడ్డి గతంలో కొల్లిపర గ్రామంలో ప్రెసిడెంట్‌గా, మునుసుబుగా చేశారన్నారు. గ్రామంలోని అవుతురామిరెడ్డి కళాశాల నిర్మాణానికి, గ్రామంలో పలు చోట్ల మహిళలకు బస్ స్టాండ్ నిర్మాణాలకు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, దేవాలయాల అభివృద్ధికి ఎంతో సహాయ సహకారాలు అందించినట్లు వివరించారు. ప్రస్తుతం ఆయన పెద్ద మనవడు గుదిబండి కృష్ణకిషోర్‌రెడ్డి (కిట్టు), వైఎస్సార్ సీపీలో రాష్ట్రస్థాయిలో పదవిలో ఉండి, అనేక పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇలా తమ కుటుంబం నుంచి చాలా మంది రాజకీయాల్లో ఉంటూ ప్రజలకు సేవ చేయడమే కాకుండా అనేక అభివృద్ధి పనులు చేపట్టినట్లు వివరించారు. తనకు కూడా ఓటర్లు ఒక అవకాశం ఇస్తే మండలం అభివృద్ధికి తనవంతు కృషిచేస్తానని గుదిబండి సూర్యకుమారి తెలియజేశారు. తనతో పాటు ఎంపీటీసీలను కూడా అఖండ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తిచేశారు.

నేడు కొల్లిపరలో పరిషత్ ఎన్నికలు

- ఎన్నికల బరిలో 38 మంది అభ్యర్థులు
- జెడ్పీటీసీ స్థానానికి ఇద్దరు పోటీ

కొల్లిపర: మండల పరిషత్ ఎన్నికలు గురువారం ఉదయం 7గంటలనుంచి సాయంత్రం 5గంటలకు వరకు ఎన్నికల ప్రక్రియకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని ఎన్నికల అధికారి అభినవ్ తెలిపారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కొల్లిపర మండలంలో పరిషత్ ఎన్నికలకు సంబంధించి 20 గ్రామాలకు గాను 16 ఎంపీటీసీ స్థానాలకు గాను 38 మంది అభ్యర్థులు ఉన్నట్లు తెలిపారు. గురువారం జరగబోయే ఎంపీటీసీ ఎన్నికలల్లో కొల్లిపర మండలంలో 45,111 మందిఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారన్నారు. ఇందులో 21,908 పురుషులు. 23,203 మంది మహిళల ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. వీరికి 66 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని, వాటిలో 550 మంది సిబ్బంది ఎన్నికల విధుల్లో పాల్గొంటున్నట్లు తెలిపారు. పోలింగ్ స్టేషన్లకు అవసరమైన బ్యాలెట్ పేపర్లు చేరుకున్నట్లు తెలిపారు.

పటిష్ట బందోబస్తు: ఎస్పీ వకుల్ జిందాల్

కొల్లిపర/తెనాలి రూరల్: పరిషత్ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో కొల్లిపర మండలంలో 66 పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. బుధవారం మండలంలోని అత్తోట గ్రామంలోని పోలింగ్ కేంద్రాన్ని ఆయన పరిశీలించి, పోలీసు సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఐదు రకాల మొబైల్ పార్టీలు, ఎస్ఐ స్థాయి అధికారి ఆధ్వర్యంలో ఒక్కో పార్టీ పనిచేస్తుందన్నారు. ఎన్నికల సమయంలో ఎవరైనా ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్నికల సమయంలో ఎవరైనా ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.



సిబ్బందికి బ్యాలెట్ పేపర్లు, సామగ్రి అందిస్తూ సూచనలు చేస్తున్న మండల ఎన్నికల అధికారి అభినవ్



అత్తోట పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ వకుల్ జిందాల్

టీమ్స్ పాల్గొంటున్నాయని ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ వలంటీర్ల సహాయం తీసుకుంటామన్నారు. పోలింగ్ కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని, సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రత్యేక భద్రతా చర్యలు, నిఘా ఉంచామన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్, 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందన్నారు. 132 మంది పోలీసు సిబ్బంది విధుల్లో పాల్గొంటారని చెప్పారు.

తెనాలి బ్రాంచి

ఇండియన్ బ్యాంక్ Indian Bank అలహాబాద్ ALLAHABAD

బలిజేపల్లివారి వీధి, మార్కెస్‌పేట, తెనాలి - 522202, గుంటూరు జిల్లా.
ఫోన్: 9912223806. ఇ-మెయిల్: tenali@indianbank.co.in

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

"APPENDIX - IV-A" [See proviso to rule 6(2) / 8(6)]

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక